క్లుప్తంగా

మాజీ ఎమ్మెల్యే పరామర్శ



కామరాజును పరామర్శిస్తున్న గొర్లె కిరణ్‌కుమార్

రణస్థలం: మండలంలోని జీరుపాలెం గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ ప్రతినిధి మైలపల్లి కామరాజు, పిషిణి గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త నీలంరాము అనారోగ్యంతో బాధపడుతుండటంతో మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆదివారం పరామర్శించారు. మండల పార్టీ అధ్యక్షుడు గొర్లె శ్రీనివాసరావు, నాయకులు మజ్జి రమేష్, మాగుపల్లి రాముడు, మిందిఅ జనార్ధన్ రెడ్డి, మీసాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉమాకవికి శ్రీరామనవమి పురస్కారం



సత్కారం అందుకుంటున్న ఉమాకవి

శ్రీకాకుళం కల్చరల్: పట్టణానికి చెందిన సాహితీ చైతన్య కిరణాల అధ్యక్షుడు భోగెల ఉమామహేశ్వరరావు (ఉమాకవి)కి పలాసలో జన జాగృతి సాహితీ సాంస్కృతిక సమాఖ్య ప్రతినిధులు శ్రీరామ నవమి పురస్కారాన్ని అందించారు. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన కవిసమ్మేళనంలో ఉమాకవి కవితను మెచ్చి ఈ పురస్కారంతో సత్కారం చేశారు.

ఉత్సాహంగా క్విజ్ పోటీలు



చిన్నారులకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

శ్రీకాకుళం కల్చరల్: పాత శ్రీకాకుళంలోని ధర్మశాస్తా ఆలయ ఆవరణలో చిల్డ్రన్స్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం చిన్నారులకు రామాయణంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎల్.నందికేశ్వరరావు, బీఎంఎస్ పట్నాయక్, ప్రసాద్, ఎల్.దీప్తి పాల్గొన్నారు.

రక్తదానానికి స్పందన



రక్తదానం చేస్తున్న అభిమానులు

శ్రీకాకుళం/శ్రీకాకుళం అర్బన్: రక్తదానం ప్రాణదానంతో సమానమని అఖిలభారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను అన్నారు. నగరంలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో ఈ నెల 8న సినీనటుడు అల్లు అర్జున్ పుట్టిన రోజు పురస్కరించుకుని ఆల్‌ఇండియా అల్లు అర్జున్ ఫ్యాన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సుధీర్ వ ర్మ, వైశ్యరాజు మోహన్, కంఠ వేణు, నవీన్, భాను, వంశీ, అబ్బాస్, అఖిల్, రాజు పాల్గొన్నారు.

పేదలకు వైద్యసేవలు అభినందనీయం



డాక్టర్ మోహన్‌ను సత్కరిస్తున్న యోగా కేంద్ర ప్రతినిధులు

అరసవల్లి: పేదల డాక్టర్‌గా పేరుగాంచిన ఇంజరాపు మోహన్ సేవలు అరసవల్లి ప్రాంతవాసులకు నిరంతరాయంగా అద్వితీయంగా అందుతున్నాయని శ్రీ సత్య సూర్య యోగా సెంటర్ సభ్యులు కొనియాడారు. శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం స్థానిక సత్యసాయి కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో డాక్టర్ మోహన్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యోగా కేంద్ర నిర్వాహక ప్రతినిధులు బి.నారాయణమూర్తి, పి.నరసింహమూర్తి, బి.ఎస్.ప్రసాద్, కె.ప్రసాదరావు, కె.లక్ష్మీభాయి ఆర్.సింహాచలం, ఎల్.తవిటినాయుడు, పి.వైకుంఠరావు, వి.నాగేశ్వరరావు, వి.మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు ఎస్పీ శుభాకాంక్షలు

శ్రీకాకుళం కల్చరల్: జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి సీతారాముల ఆశీస్సులతో సుఖ, సంతోషాల సిద్ధించాలని ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీరామనవమి ఉత్సవాల్లోజీ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

కల్యాణ వైభోగమే..!



శ్రీకాకుళం కోదండ రామాలయం వద్ద భక్తుల క్యూలైన్

శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచే రామాలయాలకు భక్తులు పోటెత్తారు. ప్రధానంగా సీతారాముల కల్యాణోత్సవం తిలకించేందుకు భారీగా తరలివచ్చారు. వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ కల్యాణ వేడుక పూర్తి చేశారు. అనంతరం భారీ ఎత్తున అన్నసమారాధన ఏర్పాటు చేశారు. సాయంత్రం శోభయాత్రలు, రామభజనలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాకుళం నగరంలోని పాలకొండ రోడ్డులో ప్రఖ్యాత కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణ వేడుకలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆలయ ఈఓ సర్వేశ్వరరావు, అర్చకులు బంకుపల్లి శేషాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సమూర్తులను ప్రత్యేక మండపంపై ఉంచి మల్లి, బంతి వంటి పూలతో మండపాన్ని అలంకరించారు. అనంతరం సీతారామ, లక్ష్మణ, సమేత ఆంజనేయుని ఉత్సమూర్తులను వేదికపై ఉంచి వేదమంత్రాల మధ్య కల్యాణ వేడుకలు జరిపించారు. అంతకుముందు స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్



కోదండ రామాలయంలో కల్యాణం తిలకిస్తున్న భక్తులు



పీఎన్ కాలనీలో వినాయక ఆలయంలో శ్రీరామ కల్యాణం



గార: అంపోలు రామమందిరం వద్ద సీతారాముల కల్యాణోత్సవం



ఎచ్చెర్ల క్యాంపస్: కొయ్యాం రామాలయంలో..



గార: జొన్నలపాడు కాలనీలో సీతారాముల కల్యాణం



శ్రీకాకుళం: మార్కెట్ వద్ద శ్రీరామ నవమి పూజల్లో మంత్రులు, ఎమ్మెల్యే, కలెక్టర్



గార: శ్రీకూర్మం దేవాలయం వీధిలో శ్రీరామ నవమి ముగింపు వేడుకలు



జి.సిగడాం: దవళపేటలో సీతారాముల కల్యాణోత్సవంలో ఈఈ పొన్నాడ సుధాకర్ దంపతులు



అరసవల్లి: వెలమవీధి రామమందిరంలో పూజలందుకుంటున్న సీతారాములు



రణస్థలం: పాతర్లపల్లిలో శ్రీరామనవమి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



రణస్థలం: దన్నానపేట శ్రీరామనవమి వేడుకల్లో వైఎస్సార్ సీపీ నేత పిన్నింటి సాయికుమార్



శ్రీకాకుళం రూరల్: వప్పంగిలో శ్రీరామ నవమి వేడుకలు



శ్రీకాకుళం రూరల్: లంకాం గ్రామంలో శ్రీరామ పట్టాభిషేకం



శ్రీకాకుళం కల్చరల్: హడ్కో కాలనిలోని రామమందిరం వద్ద కల్యాణ వేడుకలు



శ్రీకాకుళం కల్చరల్: తుమ్మావీధిలో కల్యాణోత్సవం



శ్రీకాకుళం కల్చరల్: మంగువారితోటలో..



శ్రీకాకుళం కల్చరల్: కలెక్టర్ బంగ్లా ఎదురుగా ఉన్న అభయాంజనేయస్వామి ఆలయం వద్ద..



శ్రీకాకుళం కల్చరల్: మండలవీధిలోని రామమందిరం వద్ద మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి దంపతులు



శ్రీకాకుళం కల్చరల్: ఫాజుల్‌బాగ్ పేటలో సీతారాముల కల్యాణ వేడుకలు



శ్రీకాకుళం కల్చరల్: బలగ కాలభైరవాలయంలో..



శ్రీకాకుళం అర్బన్: పెద్ద బరాటం వీధిలో..



శ్రీకాకుళం కల్చరల్: బొందిలీపురంలో కల్యాణ వేడుకలు



శ్రీకాకుళం కల్చరల్: నక్కవీధిలోని కల్యాణరాముడు



శ్రీకాకుళం కల్చరల్: బలగ హరేరామ మందిరం వద్ద కల్యాణం



శ్రీకాకుళం కల్చరల్: 'చిం' దత్తక్షేత్రంలో సీతారాముల కల్యాణం

తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి

శ్రీకాకుళం రూరల్: తల్లిదండ్రుల కలలు, ఆశయాలను విద్యార్థులు నెరవేర్చాలని క్రాంతి విద్యానికేతన్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ గుండ అమ్మడు అన్నారు. ఆదివారం సింగుపురంలోని పాఠశాల ఆవరణలో ఫేర్‌వెల్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పట్టుదలతో చదివి లక్ష్యం నెరవేర్చాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో పద్మావతి ఎడ్యుకేషనల్ సంస్థ డైరెక్టర్ సీహెచ్ దుర్గాప్రసాద్, బాపు విద్యానికేతన్ ప్రిన్సిపాల్ పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.



ఫేర్‌వేల్ డే వేడుకల్లో నిర్వాహకులు

ఘనంగా సిద్ధార్థ స్కూల్ వార్షికోత్సవం

శ్రీకాకుళం న్యూకాలనీ: నగరంలోని ఏపీహెచ్‌బీ కాలనీలో సిద్దార్థ స్కూల్ 34వ వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ మునుకోట నరసింహమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. 2024 ఏడాదిలో ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన ఎం.సరయు, బి.పవన్‌కుమార్, ఐఐటీలో సీట్లు సాధించిన బీహెచ స్వర్ణశ్రీ, ఎం.ప్రవల్లిక, బి.ఉమామహేశ్వర్‌లను, టెన్త్‌క్లాస్ టాపర్లు పి.తరుణ్‌కుమార్, పి.ప్రజ్ఞ, ఎస్.జయశ్రీరెడ్డి, ఇంటర్‌లో టాపర్‌గా నిలిచిన బోగి సుష్మశ్రీలను, వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఎంఎస్‌ఎంఈ డెవలప్‌మెంట్ ఏపీ చైర్మన్ టి.శివశంకర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల యాజమాన్యాన్ని, విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.వెంకటరావు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



జ్ఞాపికలు అందుకున్న విద్యార్థులతో శివశంకర్ రావు, నరసింహమూర్తి, వెంకటరావు

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



పోర్టు కళింగపట్నంలో జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

రణస్థలం/జి.సిగడాం/ఎచ్చెర్ల క్యాంపస్/గార: భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం రణస్థలం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాలుగు మండలాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జి.సిగడాం మండలం కేంద్రంలో పార్టీ అధ్యక్షుడు పైల విష్ణుమూ జెండా ఎగురవేశారు. ఎచ్చెర్ల మండలం అల్లినగరంలో నాయకులు మాడుగుల శ్రీనివాసరావు, సన్యాసిరావు పార్టీ జెండా విష్కరించారు. గార మండలం పోర్టు కళింగపట్నంలో పార్టీ మండల అధ్యక్షులు మైలపిల్లి లక్ష్మీజనార్దనరావు జెండాను ఆమె ఆవిష్కరించారు.

కుండీలు సరే..మొక్కలేవీ?

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం సైన్స్ అండ్ ఇంజినీరింగ్ కాలేజీలో మొక్కలు నాటేందుకు సిమెంట్ కుండీలు ఏర్పాటు చేశారు. అధీకృత సంస్థలు పరిశీలనకు వచ్చే సమయంలో మొక్కలు నాటుతున్నా తర్వాత వాటి నిర్వహణను గాలికొదిలేస్తున్నారు. దీంతో వేలల్లో ఖర్చు చేసి ఏర్పాటు చేసిన కుండీలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి.

– ఎచ్చెర్ల క్యాంపస్



చలివేంద్రం ఏర్పాటు

వేసవి దృష్ట్యా ప్రజల దాహార్తి తీర్చేందుకు వి.ఎస్.పురం పంచాయతీ సూరాపురం గ్రామంలో జిల్లా ఆర్య వైశ్య నాయకులు సుగ్గు సత్తిబాబు ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. బాటసారులకు చల్లని మజ్జిగ, తాగునీరు అందజేశారు. నాలుగేళ్లుగా ప్రతి సంవత్సరం చలివేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మునకాల రాంబాబు, పట్నాన లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

– రణస్థలం



వాడవాడలా అన్నదానం



జి.సిగడాం: అన్నదానం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు



శ్రీకాకుళం కల్చరల్: మంగువారితోటలో అన్నదానం



ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలో అన్నసమారాధన

శ్రీరామనవమి సందర్భంగా పలు గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. శ్రీకాకుళం నగరంలోని మంగువారితోట, ఎచ్చెర్ల, జి.సిగడాం మండలంలోని ఆనందపురం, పెంట, సంతవురిటి, మర్రివలస, ధవళేపేట, వాండ్రంగి తదితర గ్రామాల్లో భారీ ఎత్తున అన్నదానాలు నిర్వహించారు. పరిసర గ్రామాల ప్రజలు తరలివచ్చి అన్న ప్రసాదం స్వీకరించారు.

– సాక్షి నెట్‌వర్క్

భక్తిశ్రద్ధలతో పందిరి రాట

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పుణ్యపు వీధి అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద సీతారామచంద్రమూర్తి మందిరంలో శ్రీరామ నవమి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మకర్త ముక్కాల కొండబాబు దంపతులు పందిరిరాట వేసి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం సామూహిక కుంకుమ పూజలు చేశారు.